కేసీఆర్ పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పాటు

- మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

- జాతీయ జెండాలు ఎగురవేసి సంబురాలు జరుపుకున్న ప్రజలు - మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు

బడంగ్ పేట్, జూన్ 2: మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ సరస్వతితో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు. బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇందిరా దేవి జాతీయ జెండాను ఎగురవేశారు. మీర్ పేట్ కమిషనర్ జ్ఞానేశ్వర్, తుక్కుగూడ వాణి రెడ్డి, జల్‌పల్లి కమిషనర్ వెంకట్‌రామ్ తదితరులు జాతీయ జెండాలను ఎగురవేసి, వందరోజుల ప్రోగ్రాంలో భాగంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లే కార్డులు పట్టుకొని మున్సిపల్ సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్యాంసుందర్, నాగేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరి, తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

బీఆర్ఎస్ పార్టీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఎగరవేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. ఎంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సమ్‌రెడ్డి వెంకటరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, భీమిలి జంగారెడ్డి, శ్రీనివాస్ రాజ్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మీర్‌పేట్‌లో ..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలను అనుసరించి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ లలితానగర్ చౌరస్తాలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అరకల కామేష్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, సిద్ధాల అంజయ్య, అనిల్ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, నాయకురాలు విజయలక్ష్మి, జ్యోతి, సుర్వీ లతా శేఖర్ గౌడ్ మరియు నర్సిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు యం.ఏ రజాక్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, యాదగిరి ముదిరాజ్, చారి, శిశుపాల్ రెడ్డి, జంగయ్య, సహదేవ్, అర్జున్, హాతి రామ్ తదితరులు ఉన్నారు.

కందుకూరులో...

కందుకూరు, జూన్ 2 : రాష్ట్ర అవతరణ దినోత్సవం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబురాలు చేసుకున్నారు .ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట గోపాల్, ఎండీడీఓ కార్యాలయం ఎదుట బానోతు సరిత, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ దేవర శెట్టి చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్లో సీఐ సీతారాం, 35 గ్రామపంచాయతీలలో పంచాయతీల కార్యదర్శులు, వివిధ పార్టీల కార్యాలయం ఎదుట ఆయా రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ పాఠశాలలో జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, డైరెక్టర్లు పొట్టి ఆనంద్, సత్తినేని వెంకట్రాంరెడ్డి, పాండురంగారెడ్డి, నరసింహ, నాయబ్ తహసీల్దార్ శేఖర్, కార్యదర్శి నిమ్మ యాదిగిరి రెడ్డి, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ పతాకాలను చేతబట్టి ర్యాలీ నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ సరస్వతి

మీర్ పేట్ లలిత నగర్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, తదితరులు

పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో చైర్మన్ చంద్రశేఖర్

కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో గౌరవ వందనం జగదీశ్వర్ రెడ్డి , అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు

కందుకూరు తహసీల్దార్ కార్యాలయంలో గోపాల్

బడంగ్ పేట్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న రామిడి రామిరెడ్డి

తుక్కుగూడలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందజేసిన కమిషనర్ వాణి రెడ్డి

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఇందిరా దేవి

ఎండీఓ కార్యాలయంలో సరిత

దేవాలయాల అభివృద్ధికి కేసీఆర్ పెద్దపీట వేశారు

బీరప్ప కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తదితరులు

బడంగ్‌పేట్, జూన్ 2:: దేవాలయాల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్‌లో ఉన్న శ్రీ కామరాతి బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పురాతన దేవాలయాల అన్నింటిని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీర్చిదిద్దడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. దేవాలయాల అభివృద్ధికి గతంలో ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దేవాలయాలను కేసీఆర్ ఏ విధంగా అభివృద్ధి చేశారో యాదాద్రిని చూస్తే అర్థమవుతుందన్నారు. వేలకోట్ల రూపాయలతో దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలను పట్టించుకోవడం లేదన్నారు. గతంలో పండుగల సందర్భంగా దేవాలయాలకు నిధులు కేటాయించే వారన్నారు. చర్చిలకు గాని, మసీదులకు గాని, దేవాలయాలకు గాని అన్నీ వర్గాల ప్రజల ఆకాంక్షల కనుగుణంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆధ్యాత్మికత పెంపొందించే విధంగా కెసిఆర్ కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, బీఆర్ ఎస్ నాయకులు లక్ష్మా రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునందన చారి, అత్తాపూర్ శ్రీనివాస్ రెడ్డి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కార్పొరేటర్లు, తదితరులు బీరప్ప కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగ శ్వేత

సైదాబాద్, జూన్ 2: గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో నూతన సీసీ రోడ్ పనులను సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పనులను నాణ్యత ప్రణాళికతో చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ శిరీషకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, డాక్టర్ జయప్రకాష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేరేలా కృషి చేయండి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సుల్తాన్ బజార్, ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుల్తాన్ బజార్‌లో నూతనంగా నిర్మించిన పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించామని, బస్తీల్లోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి.. వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. బాగా పని చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను గుర్తించి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. సుల్తాన్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవనం పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి.. రెండు విభాగాల్లోని పాత భవనాలను సత్వరమే తొలగించి నూతన భవనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వర్లు, ఏడీ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షఫీ మియా, డీఈ ఆశీర్వాదం, ప్రధానోపాధ్యాయులు మాధురి, విజయలక్ష్మి, శోభ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

చంపాపేట, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ చౌరస్తా, చంపాపేట మారుతి నగర్, వివేకానంద పార్క్ వద్ద బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట ప్రభాకర్, బొక్క సదానంద రెడ్డి, కడమంచి యాదయ్య (బొంబాయి), చేగోని మల్లేష్ గౌడ్, మేక సురేందర్ రెడ్డి, రమాదేవి, వసంత రెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు జగదీష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ శివ గౌడ్, సింగంశెట్టి నందకుమార్, ఆనగొంది జంగయ్య, బండారి సత్తిరెడ్డి, చందు యాదవ్, వసంత్ కుమార్, రాచమల్ల నిఖిల్ గౌడ్, ఏడ శంకర్, రాజశేఖర్ రెడ్డి, కేశవరెడ్డి, గజ్జల సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. చంపాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద, గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద ఉద్యమకారులు రామ్, లక్ష్మణ్, ధర్వేశ్ ఖాన్, పలువురు బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఏరియాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.

కేసీఆర్ నాయకత్వంలో సస్యశ్యామలంగా మారిన తెలంగాణ

మలక్ పేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ, బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ

శ్రీరామనగర్ కాలనీ చౌరస్తాలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి

మోహన్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి తదితరులు

మలక్ పేటలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద డైరెక్టర్ శైలజతో కలిసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

చైతన్యపురి డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి

పి అండ్ టీ కాలనీ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేసిన మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ కుమార్

సిటీ బ్యూరో, జూన్ 2: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల విఠల్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సస్యశ్యామలంగా మారిన తెలంగాణను కాంగ్రెస్ నాయకులు ఎడారిగా మారుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, రుద్ర యాదగిరి, అత్తాపురం రామచంద్రారెడ్డి, పారంద నర్సింగ్ రావు, రాకేష్ రెడ్డి, నర్రి లింగం కురుమ, నాంపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్ పరిధి మోహన్ నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షుడు పాండుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి జహీర్ ఖాన్, భాస్కర్, శ్రీను, వెంకట్ పులికంటి పాల్గొన్నారు.

చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ కాలనీలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.

గడ్డి అన్నారం డివిజన్ పరిధి పీ అండ్ టీ కాలనీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ కుమార్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, రవి చారి, రవీందర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీఐ సురేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. మన్సూరాబాద్‌లోని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

మలక్‌పేటలో...

సిటీ బ్యూరో, జూన్ 2: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన ఆజంపురాలోని బీఆర్ఎస్ పార్టీ మలక్ పేట నియోజకవర్గ కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆజం అలీ, మలక్ పేట నియోజకవర్గం మాజీ ప్రధాన కార్యదర్శి నాయక్ అలీ, నాయకులు భూమేశ్వర్, నువ్వులు శ్రీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మలక్ పేట లోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సోమవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చేలోలేకార్ లక్ష్మి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి, డైరెక్టర్లు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయం వద్ద రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ, జీఎం ప్రభంజన రావు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైదాబాద్‌లో...

సైదాబాద్, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ ప్రధాన రహదారిపై సోమవారం నిర్వహించిన వేడుకల్లో సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వర్ణలతారెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్, పరమేష్ ముదిరాజ్, ఎల్లేష్, శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (టీఎస్ జీపీఎ) మలక్ పేట సలీంనగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో రాష్ట్ర అధ్యక్షులు మారం భరత్ రెడ్డి, సెక్రటరీ జనరల్ చోళ ఓంప్రకాశ్ పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ, అమరవీరులకు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం గన్ పార్క్ అమరవీరుల స్తూపాన్ని దర్శించుకుని, ఘనంగా నివాళులు అర్పించారు.

మలక్ పేట లోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకార్ లక్ష్మి

సైదాబాద్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, తదితరులు

నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ సురేష్ నాయక్ తదితరులు

తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన గొప్ప నేత కేసీఆర్

ఎన్టీఆర్ నగర్లో జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పెండ్యాల నాగేష్, మురుకుంట్ల అరవింద్ శర్మ

ఆర్కే పురం, జూన్ 2 : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏళ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్, పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని ఆర్కే పురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజక వర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ చింతచెట్ల వద్ద జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు, మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. అదేవిధంగా రైతు బంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది, డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు. మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తిరిగి తీసుకొద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ సాజిద్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళా రెడ్డి, నియోజకవర్గ మహిళా వర్కింగ్ అధ్యక్షురాలు పటేల్ సునీత రెడ్డి, సిద్ధ గొని వెంకటేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, శ్యాం గుప్తా, జగన్, జాహేద్, సంతోష్, జగన్మోహన్ రెడ్డి, శివ నాయక్, యాదమ్మ, అనురాధ, నిరంజన్, యాదగిరి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

హయత్ నగర్ వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హయత్ నగర్ వార్డు కార్యాలయం ఎదుట హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల పోరాటం ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధికారక స్వప్నమని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయిన విద్యార్థి అమరవీరులకు , ఉద్య